క్లుప్తంగా

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాలికల ప్రతిభ



చెరుకుపల్లి: రాష్ట్ర యి ఫుట్‌బాల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు గుంటూరు జిల్లా జట్టులో ఆడి మూడోస్థానం సాధించటం అభినందనీయమని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నర్గీస్ క్వాజీ అన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలంలో నిర్వహించిన 67వ ఏపీఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలలో తమ పాఠశాల బాలికలు కె.నేహా, టి.నవమిక, మంచి ప్రతిభను కనపరచి రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించటం సంతోషకరమన్నారు. రాష్ట్రస్థాయిలో ఆడిన ఇద్దరు క్రీడాకారులను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ పైనం ఏడుకొండల రెడ్డి, డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, కోచ్ సాయి కార్తీక్ ఉపాధ్యాయులు అభినందించారు.

బాలికలకు హక్కులపై అవగాహన అవసరం



బాపట్ల అర్బన్: బాలికలు హక్కుల అవగాహన కలిగి ఉండాలని వాసవ్య మహిళా మండలి ప్రెసిడెంట్ కె.విజయ అన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కమిటీ, నేషనల్ సర్వీసెస్ స్కీం యూనిట్-3 వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా వాసవ్య మహిళా మండలి ప్రెసిడెంట్ కె.విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ బాలికలు లింగ వివక్షతను రూపుమాపటానికి, మహిళా సాధికారత కోసం పోరాటం అనేవి బాలికల దినోత్సవ లక్ష్యాలన్నారు. బాలికలపై వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు దొప్పలపూడి రామోహన్ రావు, గెల్లి దిలీప్ కుమార్, జాయింట్ సెక్రటరీ కొమ్మినేని హరిపద్మ ప్రసాద్, కోశాధికారి తాళ్లూరి రామకష్ణారావు, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ జె.వెంకటలక్ష్మి, డాక్టర్ జె.లక్ష్మీలలిత, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్యక్షురాలు వై.శృతి, ఎన్.రమాదేవి, సీహెచ్ సుబ్రహ్మణ్యం, కేవీఎల్ఎస్ ఆచార్యులు, నాగమల్లేశ్వరరావు, వి.అరుణ, ప్రొఫెసర్ నిరంజన్ బాబు, విద్యార్థినులు పాల్గొన్నారు.

శారీరక సౌష్టవానికి క్రీడలు దోహదం



కర్లపాలెం(పిట్టలవానిపాలెం): కర్లపాలెం మండలం యేట్రవారిపాలెం గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామివారి ద్వితీయ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ఎంపీపీ యారం వనజ బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక సౌష్టవంతో పాటు మానికోల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. వాలీబాల్ పోటీలు గ్రామీణ స్థాయిలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని తెలిపారు. ఈనెల 11 నుంచి 13వ తేదీవరకు జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో విజేతలకు మొదటి బహుమతిని వైఎస్సార్ సీపీ నాయకుడు గాదె మధుసూదన రెడ్డి రూ.20,1116లు, రెండవ బహుమతిని దుండివారిపాలెం గ్రామ సర్పంచ్ పులుగు గోవిందమ్మ మునిరెడ్డి రూ.15,116లు, మూడవ బహుమతి రూ.10,116లు యేట్ర సాయికుమార్ రెడ్డి అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఓబీసీ మహిళా శాతంపై స్పష్టత ఇవ్వాలి



బాపట్ల అర్బన్: కేంద్రం ప్రకటించిన మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లో ఓబీసీ మహిళలకు ఎంతశాతాన్ని కేటాయిస్తున్నరనేది ప్రభుత్వం స్పష్టం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలోని సంఘ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ఎస్.ఎస్.పి.రాజు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో బీసీ కుల గణన నిర్వహిస్తామని ప్రకటించి కమిషన్ ఏర్పాటు చేసి కార్యచరణ కొనసాగించకపోవడం బాధాకరమన్నారు. త్వరలోనే బస్సుయాత్ర ద్వారా రాష్ట్రంలో బీసీలను చైతన్య పరిచేవిధంగా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, న్యాయ సలహాదారుడు ఎ.నటరాజన్, యువజన నేతలు నాగూర్, పి.యశ్వంత్ పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా ఆధునిక వైద్యం

- జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్యం
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున
- వైద్య శిబిరాల ఏర్పాటుపై సర్వత్రా హర్షం

సూరేపల్లి(భట్టిప్రోలు): దేశంలో ఎక్కడా లేనంతగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. భట్టిప్రోలు మండలం సూరేపల్లి సచివాలయం పరిధిలో బుధవారం స్థానిక వీపీ అండ్ జీఎస్ఎం హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శిబిరాన్ని సందర్శించిన మంత్రి నాగార్జున రోగులకు చేస్తున్న వైద్య పరీక్షలు, వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలు, కంటి వైద్యం, ఈసీజీ పరీక్షలు నిర్వహిస్తున్న విభాగాలను, ఐసీడీఎస్ విభాగంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ ఆరోగ్య రక్షణ పథకానికి సంబంధించిన ప్రదర్శన శిబిరాన్ని సందర్శించారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనేకమైన ప్రజలతో మమేకమై, వైద్య సేవలు అందిస్తున్న తీరుపై ఆరా తీశారు.



సూరేపల్లిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో కిట్లును అందజేస్తున్న మంత్రి నాగార్జున, పక్కన ప్రజా ప్రతినిధులు



పిట్టలవానిపాలెంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో మాట్లాడుతున్న బాపట్ల శాసన సభ్యుడు కోన రఘుపతి

జగనన్న సురక్షతో ప్రజలు ఆనందం..

ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అందుతున్న వైద్య సేవలకు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రక్త, కంటి పరీక్షలు, ఈసీజీ తదితర సదుపాయాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న వైద్య పరీక్షలు, ప్రత్యేక నిపుణులైన సేవలు, ఉచితంగా మందులు అందిస్తుండటంపై ప్రజలు ఆయన వద్ద సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గురించి ఇంతగా ఆలోచించే ముఖ్యమంత్రిని చూడలేదంటూ వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఉమ్మడి గుంటూరు జిల్లా వాలీబాల్ బాలికల విభాగం ద్వితీయ స్థానం సాధించగా .. సూరేపల్లి హైస్కూల్ విద్యార్థిని సీహెచ్ మాధవిని అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ శిబిరంలో వైద్యులు సీహెచ్ రామలక్ష్మి, భువన, ఎ. శ్రీనివాసరావు, సతీష్, సాయిచంద్, ఆప్తమాలజిస్ట్ అరుణరాణిలు పాల్గొని వైద్య సేవలు అందించారు. 377 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, జేఏసీ కన్వీనర్ గోవర్ధనగిరి చినబుజ్జి, ఎంపీటీసీ సభ్యులు రావు రాజేశ్వరి, వైస్ సర్పంచ్ జంగం వాసు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మోర్ల సత్యన్నారాయణ, ఐనంపూడి రమేష్, తిరువీధుల బాలాజీ, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు, ఈవోపీఆర్డీ టి.ఊహారాణి, సెక్రటరీ అనూరాధ, వైద్య, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు కారుమూరులో...

మండలంలోని కారుమూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివపార్వతి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. శిబిరాన్ని గ్రామస్తులు, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఆరేపల్లిలో రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందిస్తున్న తహసీల్దార్, సర్పంచ్

మోర్లవారిపాలెంలో...

రేపల్లె: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని మోర్లవారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీతిరుపతమ్మ ప్రారంభించారు. శిబిరంలో విశ్వేశ్వరం పీహెచ్‌సీ వైద్యులు 260 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికిమందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మల్లికార్జునరావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో...

చెరుకుపల్లి: ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం ఉంటేనే ఆకుటుంబం, ఆ గ్రామం అభివృద్ధి పథంలో సాగుతుందని తహసీల్దార్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఆరేపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను గ్రామంలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ మొగలిపువ్వు కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల కోసం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. వైద్యశిబిరానికి వచ్చిన 326 మందికి వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్య సిబ్బంది పలు రకాల పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులతో జగనన్న కిట్లు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ టి.నవీన్ కుమార్, కనగాల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ జీవన్ లత, కావూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సాలేహా జుబేర్, సూపర్‌వైజర్ జాలాది రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పల్లపట్లలో...

నిజాంపట్నం: ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య తెలిపారు. మండలంలోని పల్లపట్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ ప్రజలందరికీ మెరుగైన వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. శిబిరంలో 550 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ గంగుల వెంకటరత్న ప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ బసవపున్నారావు, ఎంపీటీసీ నాజర్‌ఖాన్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అల్లూరులో...

పిట్టలవానిపాలెం: మండలంలోని అల్లూరు గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ కార్యదర్శి దాసరి శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ప్రత్యేక వైద్యనిపుణులు పాల్గొని ఉచితంగా వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. గ్రామస్తులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు ఐలవరం-2లో...

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం ఐలవరం-2 సచివాలయం పరిధిలోని పద్మశాలీయ కల్యాణ మండపంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ జరుగుతుందని ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి, మండల జేఏసీ కన్వీనర్ గోవర్ధనగిరి చినబుజ్జి, సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మురుగుడు శ్రీనివాసరావు, పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు, వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొని సేవలు అందిస్తారని పేర్కొన్నారు.

విద్య. వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు

బాపట్ల శాసనసభ్యుడు కోన రఘుపతి

పిట్టలవానిపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని బాపట్ల శాసన సభ్యుడు కోన రఘుపతి అన్నారు. మండల కేంద్రంలోని పిట్టలవానిపాలెం ప్రభుత్వ కళాశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ బొలగాని అరుణకుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్‌ను రూ.17.50 లక్షలతో నిర్మించి, 24 గంటల పాటు బీఎస్సీ నర్సింగ్ చదివిన ఒకరిని నియమించడం జరుగుతుందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 7 రకాల వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు.

సురక్షకు హాజరైన వైద్యులు..

ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వినయ్, జనరల్ ఫిజీషియన్‌లు డాక్టర్ లీలా క్రాంత్ కర్మల్, డాక్టర్ మురళీ, డాక్టర్ లోకేష్, ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ కిన్నెర, ఎంఎస్ ఆఫ్తామాలజిస్ట్ డాక్టర్ అశ్వితలు పాల్గొని మొత్తం 800 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దెందుకూరి సీతారామరాజు, చేబ్రోలు కృపానందం, పార్టీ నాయకులు, కూసంపూడి దేవేంద్రరాజు, మండే విజయ్‌కుమార్, మంతెన గంగరాజు, శ్యామల నాగిరెడ్డి, దబ్బుకూటి మాధవరావు, బొలగాని సుబ్బారావు, మాజీ సర్పంచ్ బడుగు ప్రకాశరావు, ఎనుముల కోటేశ్వరరావు, అల్లూరి సురేష్‌బాబు, బోరుగడ్డ ఆదాం, అధికారులు, వైద్యసిబ్బంది, వలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

క్రికెట్ బెట్టింగులపై కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

కొల్లూరు: జూద క్రీడలపై కఠిన చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోయేది లేదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. బుధవారం కొల్లూరు పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీలలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో పోలీసు సిబ్బంది మొత్తం క్రికెట్ బెట్టింగ్‌లు అరికట్టే విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అక్రమ మద్యం విషయంలో సమన్వయంగా పని చేస్తూ ఎటువంటి అమ్మకాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కొల్లూరు పోలీసు స్టేషన్ రికార్డులు పరిశీలించిన ఆయన కేసుల వివరాల గురించి వేమూరు సీఐ వెంకటేశ్వరరావు, కొల్లూరు ఎస్ఐ జి.రాజ్యలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు సంభవించిన సమయంలో వెంటనే సిబ్బంది అప్రమతమై క్షతగాత్రులను కాపాడటంతోపాటు, తిరిగి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలన్నారు. తొలుత కొల్లూరు పోలీసు స్టేషన్‌లో రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేసుల విషయంలో అశ్రద్ధ వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచనలు జారీ చేశారు. రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ పాల్గొన్నారు.



కొల్లూరు పీఎస్‌లో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విద్యార్థినులకు చిత్రలేఖనం పోటీలు

భట్టిప్రోలు: అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం భట్టిప్రోలు టీఎంరావు హైస్కూల్‌లో విద్యార్థినులకు సహృదయ సేవా సంఘం(గుంటూరు) వారి సహకారంతో చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో సయ్యద్ షబీనా (9వ తరగతి), తైదుల సుమ (10వ తరగతి), షేక్ సాత్విక (6వ తరగతి), ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. మొదటి ఐదుగురు విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. మరో 15 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులను అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం చందలూరి రామకోటేశ్వరరావు, కరస్పాండెంట్ పి.మల్లిఖార్జునరావు, సేవా సంఘం అధ్యక్షుడు సుద్దపల్లి బాబ్జీ, కో-ఆర్డినేటర్ భూపతి సునీత, పి.వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు సత్యరత్న, పల్లవి, థెరిస్సాలు చిత్రలేఖన పోటీలను పర్యవేక్షించారు.



పోటీలలో పాల్గొన్న విద్యార్థులతో సహృదయ నిర్వాహకులు, కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

త్యాగధనుడు అమరజీవి పొట్టిశ్రీరాములు

కర్లపాలెం(పిట్టలవానిపాలెం): కర్లపాలెం కేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం అమరజీవి పొట్టి శ్రీరాములు స్టిక్కర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పొట్టిశ్రీరాములు స్మారక మండల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గుడివాడ వేణుగోపాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన స్మారకంగా స్టిక్కర్లను ఆవిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బొలిశెట్టి రాంబాబు, లలితబాబు, లక్ష్మణకుమార్, సోమశేఖర్‌రావు తదితరులు ఉన్నారు.



అమరజీవి పొట్టి శ్రీరాములు స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి

చెరుకుపల్లి: సమాజంలో ప్రతి తల్లి, తండ్రి లింగ భేదం లేకుండా ఆడపిల్లలను మగ పిల్లలతో పాటు సమానంగా పెంచుతూ, అన్ని రంగాల్లో వారు రాణించే విధంగా తీర్చిదిద్దాలని కనగాల పీహెచ్‌సీ సూపర్‌వైజర్ జాలాది రవి సూచించారు. మండలంలోని గీతం జూనియర్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కనగాల పీహెచ్‌సీ పరిధిలో ఆడపిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత పాఠశాల బాలికలకు అంతర్జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలు నేటి సమాజానికి అనుగుణంగా ప్రతి రంగంలోనూ బాలురతో పాటు రాణించి ధైర్యసాహసాలతో మెలగాలన్నారు. అందరూ లింగ నిర్ధారణ, బాల్య వివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం వంటి వాటిపై అవగాహన కలిగిఉండాలని సూచించారు. అనంతరం కర పత్రాలను బాలికలకు అందించారు. కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ పి.ప్రవీణ్, తకళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వరహాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

వరహాపురం(వేమూరు): బాలికలు విద్యారంగంలో ప్రథమ స్థానంలో నిలవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీనదయాళ్ అన్నారు. వరహాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కార్డ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ బాలికా సంరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలతో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎస్.సాంబశివరావు, సత్యనారాయణ, కె.రాజాకన్నా, డి.తిరుమలరావు, ఎం.శ్రీనివాసరావు, బి.సతీష్, కార్డ్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, ఎ.ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను బదిలీ చేయవద్దంటూ నిరసన

చావలి(వేమూరు): మండల పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను బదిలీ చేయరాదని విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డెక్కారు. వివరాల్లోకి వెళితే మండలంలోని చావలి మండల పరిషత్ పాఠశాల (ఆర్)లో 50 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు విద్య బోధిస్తున్నారు. పాఠశాలల్లో తక్కువ పిల్లలు, అదనంగా ఉపాధ్యాయుల సంఖ్య ఉండటంతో ప్రభుత్వం ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాల్లో పాఠశాలల్లో విద్య బోధించేందుకు బదిలీకి ఆదేశాలు జారీ చేసింది. దీంతో పాఠశాల పిల్లలు, తల్లిదండ్రులు అదనంగా ఉన్న ఉపాధ్యాయులను బదిలీ చేయరాదని బుధవారం పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఎంఈఓ పాఠశాల వద్దకు వెళ్లి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఇదిలా ఉండగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వెళ్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున దృష్టికి తల్లిదండ్రులు సమస్య తీసుకొని వెళ్లారు. వెంటనే ఆయన జిల్లా విద్యా శాఖ అధికారులతో మాట్లాడారు. 50 మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, నిబంధనల ప్రకారం పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పని చేయాలని, మిగిలిన ఉపాధ్యాయులు ఇతర పాఠశాలల్లో ఉపయోగించు కోవడం జరుగుతుందని అధికారులు మంత్రికి చెప్పారు. దీంతో మంత్రి విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చచెప్పడంతో నిరసన విరమించుకున్నారు.

సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి

ఎంపీపీ పెనుమాల సుశీల

రేపల్లె రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ పెనుమాల సుశీల అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వారిదరికి చేరేలా పనిచేయాలన్నారు. సమస్యలపై సచివాలయ కేంద్రాలకు వచ్చే ప్రజల నుంచి సచివాలయ కేంద్ర అధికారులు చిరునవ్వుతో స్వాగతం పలికి వారి నుంచి అర్జీలను స్వీకరించి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తమ శాఖలలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను, నిర్వహించాల్సిన పనులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అజెండాలోని అంశాలను ఆమోదించారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు పీతా వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ శివపార్వతి, తహసీల్దార్ శ్రీచరణ్, ఈవోపీఆర్డీ మల్లికార్జునరావు, వివిధ శాఖల అధికారులు,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

భిన్న వాతావరణంతో ఉక్కిరిబిక్కిరి

భట్టిప్రోలు: భిన్న వాతావరణం ప్రభావంతో ఉదయం మంచు ఆ పై వర్షం మధ్యాహ్నం నుంచి భానుడు భగభగ మండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత నాలుగు రోజులుగా ఉదయం పూట మంచు, ఆ తరువాత ఎండతో పాటు ఉక్కపోత పోస్తుంది. బుధవారం ఉదయం భట్టిప్రోలులో ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై ఏకధాటిగా గంట సేపు వర్షం కురిసింది. ఈ వర్షం మండలంలో కొన్ని ప్రాంతాల్లో లేకపోవడం గమనార్హం. ఈ వర్షం పంట పొలాలకు జీవం పోస్తుందని రైతులు తెలిపారు.



వెల్లటూరులో మేఘావృతమైన ఆకాశం

బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీకి క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ అవార్డు



మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ముప్పలనేని శ్రీనివాసరావు

బాపట్ల అర్బన్: సాంకేతిక కళాశాలలకు క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ అవార్డును బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సొంతం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే ఈ ప్రశంసా పత్రాన్ని బుధవారం విజయవాడలో 'రసాస్వద' కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నజీర్, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ పి.సుందర కుమార్ 3.49 అవుట్ ఆఫ్ 4 సాధించి నాక్ ఏ ప్లస్ సొంతం చేసుకున్నందుకు ప్రత్యేక అభినందనలను తెలిపారు. ఈ సందర్భంగా ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ షేక్ నజీర్ మాట్లాడుతూ ఇది సమష్టి కృషితో సాధ్యమైందన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీకి ఈ గౌరవం దక్కటంపై సెక్రటరీ మానం నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.